గోమాత పూజలో అచ్చెన్నాయుడు దంపతులు

- ట్రైబల్ సర్యూట్ కింద రూ. 92 కోట్లతో అభివృద్ధి

కోటబొమ్మాళి, జనవరి16, (ప్రభ న్యూస్): ఏడాదంతా రైతులకు వ్యవసాయ పనుల్లో సహాయపడుతున్న పశువులకు కృతజ్ఞత గా భావించి పూజిస్తున్న కనుమ పండుగ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయు డు తన స్వగ్రామం నిమ్మాడలో తన సతీమణి విజయ మాధవితో కలిసి గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. సర్వదేవతలు కొలువై ఉన్న గోమాతను పూజించడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. కనుమ రోజున పశుపక్షా దులను పూజించి, గౌరవించడం మన సంప్రదాయంగా ఆయన వ్యాఖ్యానించారు. అలాగే మండలంలోని ఉడికల పాడు శ్రీరామ క్షేత్రంలో కనుమ వేడుకల్లో భాగంగా బ్రహ్మశ్రీ సుసరాపు చంద్రశేఖర శర్మ చే గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 33 కోట్ల దేవతలను ఒక్క గోమాతలో దర్శించి పూజించడం మహాభాగ్యమని చంద్రశేఖర శర్మ తెలిపారు. కార్యక్రమంలో రమణ కరుణ ఆశ్రమానికి చెందిన సనపల కరుణ్ కుమార్ దంపతులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాలు అభివృద్ధికి కృషి చేయాలి

- విశ్రాంత డీఎస్పి ప్రసాదరావు

కవిటి జనవరి 16 (ప్రభ న్యూస్): ఆలయాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని విశ్రాంత డిఎస్పి ప్రసాదరావుతో పాటు ఆలయ అభి వృద్ధి కమిటీ సభ్యులు కాలింగ కార్పొరేషన్ డైరక్టర్ బెందాళం పద్మావతికి వినతి ప త్రం అందజేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో నిర్మాణ పనులు చేపడుతున్న క విటి జగన్నాథ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాలను కాలింగ కార్పొరేషన్ డైరక్టర్ బెందాళం పద్మావతి సందర్శించారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పద్మా వతికి శాలువాతో సత్కరించి జ్ఞాపకం చేశారు. అనంతరం విశ్రాంత డీఎస్పి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కాలింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతికి వినతి పత్రం అం దజేశా రు. టీటీ డీ ద్వారా నిధులు మంజూరు చేసి ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యే లా స హకరించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో పాండవ చం ద్రశేఖర్, బి.పి. రెడ్డి, సీతాలు, లోకనాదం, జగన్నాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి మాస్టర్‌కు గణిత మిత్ర అవార్డు

సోంపేట జనవరి 15(ప్రభ న్యూస్): శ్రీకాకుళం జిల్లా,సోంపే ట మండలం, కొర్లాంలోని జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ 15వ వార్షికోత్సవం సందర్భంగా, నిరంతరం గణితశా స్త్రంపై నిపుణుడు రాంబుడ్డి గణపతి గణిత మిత్ర అవార్డును అం దజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాంబడ్డి గణపతి కోర్లంలో మాట్లాడుతూ గణితం పైన విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి ఆసక్తి రేకెత్తించుటకు గణిత అవధానం కార్యక్రమంను రాష్ట్ర వ్యాప్తంగా ఎవరు ఎక్కడికి పిలిచినా, స్వంత సెలవుతో, స్వంత ఖర్చులతో హాజరు అవుతూ, నేటికీ 246 కార్యక్రమాలు విజయవం తంగా నిర్వహించి, తద్వారా విద్యార్థులకు గణి తంపైన అభిరుచి, ఆసక్తి, అవగాహన , సృజనాత్మకత, పెంపొం దించే విధంగా తయారుచేసి అందరి మన్ననలు, అభినందనలు, అవార్డ్స్ అందుకుం టున్నారని అన్నారు. ఈ సందర్భంగా గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు గణితంపైన ఆసక్తి కలుగుటకు, సబ్జెక్ట్ పైన బోధన ప్రక్రియలు కన్నా, ముందుగా గణితంతో గారడీలు,గణిత విన్యాసాలు, అంకెలుతో ఆటలు,గణిత చిట్కాలు, గణితంతో గమ్మతులు,గణిత క్రికెట్,గణితవైకుంఠపాళీ, గెలిచింది ఎవరు?గణితగేయాలు, గణితనాటికలు, గణిత గుర్తులతో తమాషా కథలు,గణిత అంత్యాక్షరి, గణిత సూక్తులు, మెదడుకు మేత, మెదడుకు పదును, గణిత చదరాలు, ఒకేపేజీలో 1,10, 100,1000 సంవత్స రాల క్యాలెండర్ తయారు చేయడం, ఎనిమిది అంశాల తో గణిత అష్టావధానం,పది అంశాలు తో గణిత దశా వధానం మరియు పన్నెండు అంశాలు తో గణిత ద్వాదశా వధానం ను నిర్వహించి,గణిత శాస్త్రంలోని స మస్య సాధనలో ముఖ్య అంశాలుగా భావించే వేగం, ఖచ్చితత్వం ను అభివృద్ధి చెందుటకు పై ప్రక్రియ లు ఎంతో దోహదపడతాయి అని అన్నారు. ఇంతటి పురస్కారం గణిత మిత్ర అవార్డు ను లభించుటకు ముఖ్య కారకులైన, గురు పూజ్యులు ,గణిత అవధానం కార్యక్రమం రూపకర్త,గణిత శాస్త్ర పూర్వక పాదాభివందనములు తెలియ జేస్తూన్నానన్నారు.

రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలుగా షర్మిల పట్ల అభినందనలు



రణస్థలం డిసెంబర్ 16 (ప్రభన్యూస్): ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షునిగా వైఎస్ షర్మిల రెడ్డి నియామకంతో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని జవసత్వాలను పెంచుతుందని ఆమె నియామకం పట్ల అభినందనలను తెలియజేస్తున్నట్లు ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు తెలిపారు. రణస్థలంలో విలేకరు లతో మాట్లాడుతూ ఆయన మంగళవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని వైయస్ కుటుంబముతో పార్టీకి ఎంతో సాన్నిత్యం సంబంధాలు ఉన్నాయని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన భుజాన్ని వేసుకొని గెలు పుకు పార్టీ అధికారానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన వారసు రాలుగా షర్మిలా రెడ్డి పార్టీ అధ్యక్షునిగా నియామకం కావడం ఎంతో ఆనందదాయక మన్నారు ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఆమె నాయకత్వంలో అందరం కష్టపడి పనిచేసి పార్టీ మరల అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు.

దళిత నేతకు అవమానం

- దళిత ప్రజాప్రతినిధులు గుర్తుకు రారా

రణస్థలం డిసెంబర్ 16 (ప్రభన్యూస్): సామాజిక న్యాయం దళితులకు గౌరవం అని పేరే తప్ప, దళిత నేతలు గుర్తించడం లేదని ఆ ప్రజా ప్రతినిధులకు తగిన గౌరవం అధికారులు ఇవ్వడం లేదని సాక్షాత్తు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు దళిత ముఖ్య నేత టొంపల సీతారాం ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రణస్థలం మండల జడ్పి టిసి సభ్యులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు టొంపలు సీతారాం పేరుని అధికారులు దళితులకు సంబంధించిన ఒక కార్యక్రమానికి ఆహ్వానంలో వేయకపోవడం పట్ల తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈనెల 18వ తేదీన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా , శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నసామాజిక సమత కల్పం సమావేశానికి సంబంధించిన, ఆహ్వాన పత్రికలో అనేకమంది దళిత నాయకులు, ఇతర నాయకుల పేర్లను ముద్రిం చారు. ఈ ఆహ్వాన పత్రికను చూసిన సీతారాం ఒక్క సారిగా అవాక్కయ్యారు ఆవేదన కు గురయ్యారు, రెండుసార్లు రణస్థలం మండలంలో జడ్పిటిసి సభ్యునిగా ఎన్నికై ప్రస్తుతం జడ్పిటిసి సభ్యునిగా కొనసాగుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ క మిటీ సభ్యు లుగా ప్రస్తుతం కొనసాగు తున్నప్ప టికీ, జిల్లా కలెక్టర్ తో సహా సాంఘిక సంక్షేమ శాఖ అధికా రులు సైతం తమ పేర్లు గుర్తుకులేక ముదిం చకపోవడం శోచనీయ మన్నారు . ఒక దళిత నేతకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అధికా రులు ఇప్పటి కైనా స్పందిం చి ఇకపై దళిత నేత లను కించపరిచే విధంగా ఆహ్వాన పత్రికలు ముద్రిం చవద్దని. జరిగిన తప్పిదాన్ని సరిదిద్దుకోవా లని కోరారు.

సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో పశువుల పండుగ

కవిటి జనవరి 16 (ప్రభ న్యూస్): మండపల్లి గ్రామ శివార్లలో గల సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం లో కనుమ పండుగ సందర్భంగా పశువుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోంపేటకు చెందిన సాన హైమవతి శ్రీనివాసరావు దంపతులు, పైడిశెట్టి ఈశ్వరి వెంకటరావు దంపతులు సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉన్న గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవుల దానా కోసం 4వేల అయిదు వందల రూపాయలు విరాళంతో పాటు ట్రాక్టర్ లోడ్ వరిగడ్డి వితరణగా అంద జేశారు. ఈ సందర్భంగా దాతలకు సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్ , మోహనరావులు కృతజ్ఞతలు తెలియజేశారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే నిర్వబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30.01.2024న మ॥12.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042517522	పెయ్యల మాధురి	తండ్రి బాబూరావు	1 13, పెయ్యలవానిపేట, తోటపాలెం, శ్రీకాకుళం, ఆం.ప్ర-532005.	28-08-2023	138307.32
జూబ్లీహిల్స్	101042517523	పెయ్యల మాధురి	తండ్రి బాబూరావు	1 13, పెయ్యలవానిపేట, తోటపాలెం, శ్రీకాకుళం, ఆం.ప్ర-532005.	28-08-2023	180447.83

వేలం తేది : 30.01.2024న మ॥12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్